విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
గురువారం 07 నవంబర్ 2024 8 పేజీలు

మహిళా సాధికారతకు కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మహిళా సాధికారతకు స్వయం సహాయక సంఘాలు ఇతోధికంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జరిగిన స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్ నిర్వహణపై నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడు తూ మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాల న్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడంతో పాటు మహిళా సాధికార తకు కృషి చేయాలన్నారు. ప్రతి బాలిక ఖచ్చితంగా చదువుకొనేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయడంతో పాటు సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా 0 నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు ముఖ్యంగా బాలికలపై దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నవని, బాల్య వివాహాలను అరికట్టుటకు క్యాంపెయిన్ చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి స్వయం సహాయక సంఘలా సభ్యులు భాగస్వాములు కావాల్సిన అవసరం వుందన్నారు. స్వయం సహాయక సంఘాలను మిగతా 2 లో ...

ధాన్యం కొనుగోలకు ప్రణాళిక సిద్ధం చేయాలి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఈ రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై మార్కెటింగ్, పౌర సరఫరాలు, వ్యవసాయ, ట్రాన్స్ పోర్టు, మార్కెటింగ్, కోపరేటివ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 59,547 మెట్రిక్ టన్నుల ధాన్యం, 61, 583 మెట్రిక్ టన్నుల రెడ్ గ్రామ్ పంట ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రబీ సీజన్‌లో ఉత్పత్తి అయిన పంటను కొనుగోలు చేసేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్దంగా ఉండాలన్నారు. ఇందుకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్లు, వీఎవోలు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసుకొనేలా ప్రణాళికలు మిగతా 2 లో ...

మౌలిక వసతులు కల్పించండి

ఆంధ్రప్రదేశ్ వ్య.కా.స జిల్లా కార్యదర్శి భాగ్యశ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన పేదల కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్డి బాగ్య శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమావేశం సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ పేదలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న కాలనీలకుతాగు నీటి కుళాయిలు, సీసీ రోడ్డు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మురుగు కాలవలు, అంగన్వాడీ కేంద్రాలు, పార్కులు, వీధి దీపాలు వంటి వసతులను సమకూర్చాలని కోరారు. సీపీఐ పార్టీ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్యాడిసన్ పేట ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహసంకల్ప నగర్, మూలపాలెం ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్, బేతనీ కాలనీ ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్, మార్కెట్ యార్డ్ ఎదురు ప్రభుత్వ ప్రైవేటు భూములలో నివసిస్తున్న వారికి, వైయస్సార్ నగర్, డ్రైవర్స్ కాలనీలో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు అన్ని సదుపాయాలు ప్రభుత్వమే ఏర్పాటు మిగతా 2 లో ...

వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలి

- నిబంధనల పేరుతో గత ప్రభుత్వంలో తొలగించిన పింఛన్లు
- కూటమి ప్రభుత్వంలోనైనా నిబంధనలు తొలగించి వృద్ధులకు పెన్షన్ అందించాలి

విశాలాంధ్ర - రేపల్లె : దారిద్ర రేఖకు దిగువనున్న తెల్ల కార్డు కలిగిన కుటుంబాలలోని 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు తెల్ల రేషన్ కార్డ్ ప్రాతిపాదికన ప్రభుత్వం వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధాప్య పెన్షన్ అంటేనే వయసు పైబడి ఎలాంటి పనులకు సహకరించని దేహంతో బాధపడుతున్న వృద్ధులకు ఆసరాగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న చిరు కానుక ఇది. కన్న కొడుకులు, కుమార్తెలు వృద్ధులను అనాథులుగా కొన్ని కుటుంబాలు వదిలి వేస్తున్నారు. అయితే గతంలో 60 సంవత్సరాలు పైబడి ఉన్న వృద్ధులకు మాత్రమే ఈ పెన్షన్ సౌకర్యం వృద్ధులకు లభించేది. గత వైసీపీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగివున్న 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు నిబంధనల పేరుతో ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లను నిర్ధాక్షణంగా నిలిపివేసింది. ఈ నిబంధనలు ఇల్లు ఉందా, కరెంట్ బిల్లు వస్తుందా అయితే పెన్షన్ కట్ అనే నిబంధనలతో వేలాదిమంది వృద్ధుల పెన్షన్ నాటి వైసీపీ ప్రభుత్వం తొలగించింది. దీంతో వృద్ధాప్య పెన్షన్ ఇవ్వటానికి ఇంటి కొలతలు పెరిగాయని, కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, కుంటి సాకులతో ప్రభుత్వం వృద్ధులకు ఇవ్వవలసిన వృద్ధాప్య పెన్షన్‌ను నిర్ధాక్షణంగా నిలిపివేయడంతో అనేక మంది వృద్ధులు యాచకులుగా తయారై రోడ్డున పడ్డారు. దీంతో వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహించిన ఆ కుటుంబాలు మాకు సమయం వస్తుంది అని ఓర్పుతో ఎదురు చూశారు.ఆ సమయం మిగతా 2 లో ...

నేరస్తులకు శిక్ష పడినప్పుడే బాధితుడికి న్యాయం

8

ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

4

కృషి చేయాలి (మొదటిపేజీ తరువాయి)

బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త యాప్ ను తీసుకొని రావడం జరుగుచున్నదని, ఈ యాప్ లో స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక పరమైన, సామాజిక పరమైన సమగ్ర డేటా ను నమోదు చేయడం జరుగుతుందని, ఈ యాప్ నిర్వహణ పై ఈ రోజు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని సమగ్ర డేటా నమోదుకూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ యాప్ జనవరి మాసానికి అందుబాటులో రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవి కుమార్, ఏ.ఓ వినీల్, టెక్నికల్ సిబ్బంది ఫణి కుమారి, సంతోష్ కుమార్, జయకుమార్, కల్పన, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించండి (మొదటిపేజీ తరువాయి)

చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలకు వందరోజుల పని కల్పించినట్లు పట్టణ ప్రాంత వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు మామిడి బత్తుల అశోక్, యేసు రత్నం పాల్గొన్నారు.

మంజూరు చేయాలి (మొదటిపేజీ తరువాయి)

రానే వచ్చింది అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని ఓట్లు ద్వారా గత వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించి వృద్ధులకు పెన్షన్లు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రణాళిక సిద్ధం చేయాలి (మొదటిపేజీ తరువాయి)

సిద్ధం చేసుకోవాల న్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రక్కా ప్రణాళికతో గన్నిబ్యాగ్స్, హమాలీలు, ట్రాన్స్ పోర్టు వాహనాలు, ముందుగానే సిద్ధం చేయాలన్నారు. గన్నీ బ్యాగ్స్ సమస్య తలెత్తకుండా ముందుగానే ఎన్ని అవసరమో నిర్ధారించి, సిద్ధం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి సేకరణ కమిటీ ల ఏర్పాటు తో పాటు సంబంధిత కమిటీల సమావేశాల షెడ్యూల్ ను రూపొందించి ఈ నెలాఖరు నాటికి అన్నీ స్థాయిలో కమిటీల సమావేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, డి.ఎస్.ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, డిఎస్వో పద్మశ్రీ, డీటీసీ సుశీల, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాసులు రెడ్డి, వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ఎఫ్ సీఐ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఆమోదంపై సీఎం, డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు : లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధికి సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదలకు పై ఎంతో మందికి న్యాయం జరగబోతోం దన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కీలకమైన ఆ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గానికి, ముఖ్య మంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2014-15 నుంచి 2018-19 మధ్య పనులు చేసి, బిల్లులు రాక ఇంతకాలం ఎన్నో అవస్థలు పడుతున్న కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లకి ఇది ఊపిరి నిలిపే శు భవార్తగా పేర్కొన్నారు. బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో ఈ మేరకు నీరు చెట్టు పనుల బకా యిల చెల్లింపులు చేయాలన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఎంతోమంది అప్పులు తెచ్చి మరీ పనులు చేసినా జగన్ ప్రభుత్వ కక్ష సాధింపుల కారణంగా బిల్లులు నిలిపివే యడంతో ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు చూడా ల్సిన వచ్చిందని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో జగన్ ప్రభుత్వం రావడం తోనే నీరు చెట్టు కింద పనులు చేసిన వారికి కష్టాలు మొదలయ్యాయని, సుమారు రూ. 1,216.84కోట్ల బిల్లులు చెల్లించకూడదనే దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. తర్వాత కోర్టు కేసులతో మెట్టుదిగినా విజిలెన్స్ తనిఖీల పేరుతో వేధింపులకు పాల్పడి బిల్లులన్నీ పెండింగ్‌లో ఉంచారన్నారు. వాటికి సంబంధించి కూటమి ప్రభుత్వం రాగానే ఆగస్టులో రూ.256 కోట్లు కేటాయించారన్న డాక్టర్ లక్ష్మీ ఇప్పుడు మంత్రివర్గం ఆమోదంతో మిగిలిన బకాయిలు కూడా చెల్లింపులు చేసే అవకాశం వచ్చిందన్నారు. జగన్ పాలనలో మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు, సాను భూతిపరులను దారుణంగా ఇబ్బందులకు గురిచేశారని, కోలుకోలేని స్థాయిలో దెబ్బతీశారన్నారు. ఇంతకాలంగా అందరి ఎదురు చూపులకు మోక్షం లభించి ఫలితం దక్కుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. నీరుచెట్టు పనులు తిరిగి ప్రారంభించాలన్న నిర్ణయంతో అందరికీ మళ్లీ మేలు జరిగే అవకాశం వస్తుందన్నారు. అలాగే మంత్రివర్గం ఆమో దం పొందిన భూకబ్జా నిరోధక చట్టంతో ఇంత కాలంగా పేట్రేగిపోయిన కబ్జాకోరులకు ముకుతాడు పడుతుం దన్నారు. కొత్త చట్టం ప్రకారం ఆక్రమణ దారులకు 10-14 ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉండడంతో భూఆక్రమణ ఆలోచనలు రావాలంటే భయం పుట్టే అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి : నాగేంద్రబాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఖాతాదారులు బ్యాంకులు అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. కెనరా బ్యాంక్ నోడల్ ఆఫీసర్ టీ నాగేంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని రుద్రవరం గ్రామంలో సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో జన సురక్ష క్యాంపుపై ఆర్థిక అక్షరాస్యతపై జన సురక్ష క్యాంపు ఖాతాదారులతో సమీక్ష నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండి నామిని పేరు పెట్టుకొని ఉండాలని రన్నింగ్ చేస్తున్నట్లయితే ప్రతి ఒక్క బ్యాంకు ద్వారా సోషల్ సెక్యూరిటీ స్కీను పొందే అవకాశం ఉంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్

యోజన సుకన్య సమృద్ధి యోజన పి పి ఎఫ్ ప్రధాన మంత్రి ముద్ర యోజన విద్య లక్ష్మి పోర్టబుల్ ద్వారా ఎడ్యుకేషనల్ లోన్స్ గృహ రుణాలు పర్సనల్ లోన్స్ అనేక స్కీములు పొంద అవకాశం ఉందని వారు తెలిపారు. 40 మందికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ఇన్సూరెన్స్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఆత్మకూరు చిన్ని రాజా అమృత రాజు మేనేజర్ టి నాగేంద్రబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రస్తుతం సమాజంలో మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని కస్తూరిబా విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగివుండాలని, ఏదైనా జరిగితే తక్షణమే తల్లిదండ్రులకు కాని, ఉపాధ్యాయులకు కాని పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది, కస్తూరిబా స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీలో అప్రెంటిస్‌కు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈనెల 13న ఏపీఎస్ఆర్టీసీ లో అప్రెంటిస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించబ డునని ఒంగోలు ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ అప్రెంటిషిప్ సలహాదారులు నాగేశ్వర రావులు తెలిపారు. ఇంటర్వ్యూలు జోనల్ సిబ్బంది కళాశాల, కాకుటూరు, నెల్లూరు జిల్లాలో జరుగునని చెప్పారు. విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్, అప్రెంటీస్ నమోదు సంఖ్య, దరఖాస్తు నకలతో పాటు హాజరు కావాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే ఫోన్ నంబర్ 9703165456 ను సంప్రదించాలని కోరారు.

బీఎస్ ఎన్ ఎల్ ఫ్రాంచైజ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు - 2 పరధిలోని బీఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డ్స్ మరియు రీ చార్జ్ వ్యాపారం చేయుటకు ఫ్రాంచైజ షిప్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈ (సేల్స్) డీవీ ఎల్ చంద్రశేఖర్ తెలిపారు. కొత్త పట్నం నుండి చీమకుర్తి రోడ్ వరకు ఉత్తర భాగం, ఉప్పు గుందూరు నుండి మద్ది పాడు వరకు పరధిలోనికి వస్తాయని చెప్పారు. ఆసక్తి గల వ్యాపారులు ఈనెల 14 లోపు బీఎస్ ఎన్ ఎల్ కార్యాలయంలో దరఖాస్తు దాఖలు చెయ్యాలని కోరారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ను లేదా ఫోన్ నంబర్లు 9490175901 లేదా 9441996699లను సంప్రదించాలని కోరారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక సేవ సంకల్పం ట్రస్ట్ ఆధ్వర్యంలో తన కార్యాలయం నందు బుధవారం 26 మంది పేద ప్రజలకు అనుధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి సెక్రటరీ చివుకల రామ్ గోపాల్ జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు షేక్ హసీనా బేగం సభ్యులు వేమా కవిత శీలం మల్లారెడ్డి కొత్తపల్లి ఆంజనేయులు రామకూరి జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో 'పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుట" పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి మాట్లాడుతూ గత 2-3 సంవత్సరాలుగా రైతులు ఎక్కువ గా పొగాకు పంట సాగుచేస్తున్నారు దాని వలన రానున్న కాలంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారు అని తెలిపారు. పొగాకు సాగుచేయడం వలన గాలి, వాతావరణం కలుషితం అవ్వడం, నీరు కలుషితం, భూమి ఆరోగ్యం దెబ్బతినడం,శ్వాసకోశ వ్యాధులు రావడం, జనాలు మత్తుకి బానిస అవ్వడం మొదలైన ఇబ్బందులు గురివుతాయి అని తెలిపారు. పొగాకు పంటకు కూలీల ఖర్చులు ఎక్కువ, మార్కెట్ ధరలు మారుతుండడం వలన ఒక్కోసారి రైతులు ఇబ్బందులు పడతారని రైతులకు తెలిపారు. ఈ ఇబ్బందులను రైతులు గుర్తించి రానున్న కాలంలో రైతులు పొగాకు సాగుచేయడం తగ్గించాలని తెలిపారు. పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాలు, మొక్కజొన్న, పూలు, పండ్లు, కూరగాయలు వంటి ఉద్యాన పంటలు సాగు చేయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కె. శిరీష, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవ విగ్రహాలకు పూజలు

విశాలాంధ్ర-కొండపి : కొండపిలోని శివాలయానికి నూతనంగా దాతలు బహుకరి ంచిన ఉత్సవ విగ్రహాలకు బుధ వారం ఘనంగా అర్చకులు పూజలు నిర్వహించారు. వినాయక స్వామి విగ్రహం, అయ్యప్ప స్వామి విగ్రహం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా యువత అధికార ప్రతినిధి నేతి రవికుమార్, పమిడిపాటి దీపులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు. మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య మరియు కొండపి మండల గ్రామ తెలుగుదేశం నాయకులు. మరియు మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : చవటపాలెం, లింగంగుంట గ్రామంలో బుధవారం క్రాఫ్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రాంలో భాగంగా పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడంపై రైతులకు గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు వ్యవసాయ సహాయ నాయకులు రైతులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - బొద్దికూరపాడు

తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

ప్రకాశం జిల్లా, తాళ్ళూరు మండలం, బొద్దికూరపాడు గ్రామ పంచాయితీ పరిధిలో గల మైనర్ ఇరిగేషన్ చెరువు నందు 2024-25 ఒక సం॥ కాలమునకు అనగా **1434 ఫిసలీకి చేపలు** వేసి, పెంచి పట్టుకొను హక్కులకుగాను **తేది. 14-11-2024**న **ఉదయం గం॥ 10-00ల నుండి మధ్యాహ్నం 4.30 వరకు** బొద్దికూరపాడు గ్రామ సచివాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

షరతులు :

1) పాటలో పాల్గొనే వారు, ధరావత్తు లేదా డిపాజిట్ క్రింద **రూ.3,70,000/-లు** ఏదేని బ్యాంకు నుండి పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, బొద్దికూరపాడు వారి పేరుమీద డి.డి.ని తీసి జతపరచవలెను. 2) ప్రభుత్వ మద్దతు ధర 14,80,000/-లు, చెరువు కాల పరిమితి 2024-25 వరకు అనగా ఒక సం॥రం (1434 ఫిసలీకి మాత్రమే). 3) బహిరంగవేలంలో పాల్గొనువారు డిపాజిట్లను మధ్యాహ్నం 1 గం॥నుండి 3 గం॥ల వరకు మాత్రమే తీసుకొనబడును. ఈ వేలం పాటలో పాల్గొనువారు రూ. 5,00,000/- సాల్వెన్సీ సర్టిఫికేటు సమర్పించవలెను, 4) పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీకి పూర్తి అధికారం కలదు. షరతులు వర్తిస్తాయి.

అల్లం వెంకటేశ్వర్లు	మందా శ్యాంసన్
పంచాయితీ కార్యదర్శి	సర్పంచ్
8688076399	9177877394, 9505695767

బొద్దికూరపాడు గ్రామ పంచాయితీ, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-పీసీపల్లి : ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ కోరారు. బుధవారం వయోజన విద్యపై స్థానిక శ్రీ శక్తి భవనంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సాయంత్రం అంగన్‌వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీఓఏలు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వాలంటీర్ టీచర్లను నేర్పుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు సంజీవి మాట్లాడుతూ మండలాల వారీగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి అంగన్‌వాడీ సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. మండలస్థాయిలో టీచర్లు ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు సంజీవి ఏటీఎం వయోజన విద్య పర్యవేక్షకులు ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా సీసీ లు గీత భాస్కర్ శశిరేఖ వీఏఎలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు లైను ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చౌటపల్లి ఎస్సీ కాలనీలో ఆర్‌డిఎస్ఎస్ పథకం కింద నూతనంగా నిర్మించనున్న విద్యుత్‌లైను, స్తంభాల ఏర్పాటుకు బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాలనీలో పాత విద్యుత్తు లైను తొలగించి నూతనంగా విద్యుత్తులైన ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి విద్యుత్ ఈ ఈ శ్రీనివాసరావు, చీమకుర్తి విద్యుత్తు ఏడి మోహన్‌రావు, విద్యుత్ ఏఈ బ్రహ్మం టీడీపీ అధ్యక్షులు ఏం బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య మాజీ అధ్యక్షుడు వరికూట వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ అధ్యక్షుడు ఏదుబాటి వెంకటలక్ష్మి నారాయణ చౌదరి కనకం నరసింహారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరక్షరాక్షలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎంపీడీవో

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో నాసర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దోర్నాల మండలం మండల మహిళ సమైక్య భవనములో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నాసర్‌రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ శిక్షణ గురించి ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ప్రభుత్వ పథకాలు అందుకొని అందులో భాగంగా ప్రతి మహిళ నిరక్షరాస్యత నుంచి అక్షరాస్యత వైపు మరలాలని ఆయన కోరారు. వయోజన విద్య సూపర్వైజర్ మార్కాపూర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యతతో పాటు సామాజిక అభివృద్ధి వైపు, ఆర్థిక అక్షరాస్యత వైపు మరలి మహిళ అక్షరాస్యులు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏపిఎం దర్శనం పోలయ్య, సీసీలు ఆశీర్వాదం, శ్రీను, సంఘ సభ్యులు వలంటీర్లు పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారికి అభినందనలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఎంఈఓగా పనిచేస్తున్న బి సామ్యూల్ జాన్ మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, విద్యా వనరుల శాఖ సిబ్బంది సుబ్బారెడ్డి సత్యనారాయణ పలువురు అభినందించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

విశాలాంధ్ర–కొనకనమిట్ల:మండలములోని తువ్వపాడులో బుధవారం మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పొగాకు పంటకు ప్రత్యేక పంటల సాగు చేయాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని అమూల్య, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి లక్ష్మి, శిరీష ఏఈఓ విక్రం, రైతులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై జి కోటయ్య అన్నారు. ఈనెల 05న విశాలాంధ్ర దినపత్రికలో పరిమితికి మించి ప్రయాణం అనే శీర్షిక వెలువడిన సంగతి పాఠకులకు తెలిసిందే ఈ కథనానికి స్పందించిన స్థానిక ఎస్సై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు నిర్లక్ష్యంగా ప్రయాణికులను ఎక్కిస్తూ ఆటోలు నడుపుతున్న ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్ కట్టాలని రోడ్ ట్యాక్స్ చెల్లించాలని లైసెన్స్ ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోరాదని వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాల నడపాలని సూచించారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : ఏపీ సిఐడి వారి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక టంగుటూరు టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టంగుటూరు తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పిస్తూ చట్టాన్ని దుర్వినియం కాకుండా నిజమైన బాధితులకు న్యాయం చేకూర్చటమే చట్ట రూపకర్తలకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. చార్జిషీట్ నమోదైన అనంతరం లక్ష రూపాయల వరకు బాధితులకు పరిహారం ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. మండలంలో 21 పైగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదయి ఉన్నాయని వాటి అనుమతుల కోసం జిల్లా కలెక్టర్కు సిఫార్సు చేసి ఉన్నామని త్వరలోనే బాధితులకు పరిహారం అందిస్తామని తహసీల్దార్ ఆంజనేయులు పేర్కొన్నారు. సిఐడి సీఐ వెంకటేశ్వర్లు సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్ అయ్యా టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఎంఈఓ తన్నీరు బాలాజీ దళిత రైట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు తుళ్ళిబిల్లి అశోక్ బాబు పాల్గొన్నారు.

రైతులు అపరాల సాగు చేయాలి : విజయకుమార్

విశాలాంధ్ర-కొండపి : పొగాకు సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు జాతి పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి విజయకుమార్ సూచించారు. మండలంలోని పెదకండ్లగుంట జాలపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి డివిజన్ కుమార్ మాట్లాడారు. పొగాకు సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సెనగ, కంది, బొబ్బర్లు వంటి పప్పు జాతి పంటను సాగు చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మహేష్ రైతులు పాల్గొన్నారు.

తెగుళ్లపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వరి పంటలో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిని శ్రీమతి నిర్మలాదేవి అన్నారు. మండలంలోని మానేపల్లి, తెల్లగట్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ వరిలో ఆకుముడత పురుగు ఎక్కువగా ఉందని, వరి ప్రస్తుతం మబ్బు దశ లేదా ఈనే దశలో ఉందని ఆమె అన్నారు. నత్రజని ఎరువుల వాడకం అధికమైనపుడు ఈ పురుగు ఉధృతి పెరుగుతుందని ఆమె అన్నారు. దీని నివారణకు 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారీ చేయాలన్నారు. ఎంపివో రామయ్య మాట్లాడుతూ, డ్రిప్ పరికరాలు 90 శాతం రాయితీతో ఉన్నాయని, కావలసిన రైతులు తీసుకోవచ్చునన్నారు .ఈ కాశర్యక్రమంలో మార్కెటింగ్ స్టాఫ్ శ్రీనివాస్, వివిఏ వసంతరెడ్డి పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మిరప పంటను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. మిరప పంటలో కొమ్మ ఎండు తెగులు ను గుర్తించడం జరిగింది. ఈ తెగులు నివారణకు కెప్టెన్ మరియు హెక్జా కొనాజోలు 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ. చైతన్య కుమార్, విఎస్ఏ షెడ్రాక్‌బాబు రైతులు పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర-పామూరు : విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంపీడీవో బి సురేష్, ఎంఈఓ జి కరుణ కుమారి అన్నారు. బుధవారం మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో పాటు వారు రుచి చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం ఉండాలని, వంటగదిని శుభ్రముగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోళ్ళ మాల్యాద్రి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, చుంచు కొండయ్య ,గోళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ శిక్షను రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో ఉపాధ్యాయులు బోధనలో తప్ప మిగిలిన అన్ని విషయాలలో తీవ్రమైన ఒత్తిడి లోనవుతున్నారని ఒత్తిడికి లోనయ్యే పనుల నుంచి తప్పించాలని తక్షణమే ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం రద్దు చేయాలని ఏపీటీఎఫ్ సిఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జెవిస్ ఆనందబాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు అపార్ నమోదు ఆధార్ మిస్ మ్యాచ్ సమస్యలు, యఫ్ ఎల్ ఎన్, లీడర్ షిప్ శిక్షణలు, పదవ తరగతి నామినల్ రోల్స్ అనేక బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయుల్లో తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్న కారణంగా వెంటనే రెసిడెన్షియల్ మోడ్ శిక్షణ కార్యక్రమాన్ని రద్దుచేసి, నాన్ రెసిడెన్షియల్ తరహాలో డివిజన్ కేంద్రాల్లో నిర్వహించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని కాకర్ల గ్రామం డ్యాం సమీపంలో మాగుటూరు గ్రామానికి సంబంధించిన ఒక వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అతన్ని అదుపులోకి తీసుకొని 48 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుదర్శన్ యాదవ్ తెలిపారు.

నిలిచిన దేవస్థానం షాపుల వేలం

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణం నడిబొడ్డులోవున్న శ్రీవల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానమ్ముకు చెందిన షాపులకు బుధవారం నిర్వహించాల్సిన వేలం పాటలు కొన్ని కారణాల వలన నిలిచినట్లు కార్యనిర్వాహణా ధికారి ప్రకటించారు. షాపులకు నామమాత్రపు అద్దెలతో అనుభవిస్తున్న ఆక్రమణదారులు వేలంపాట నిర్వహిస్తే తమకు దక్కువన్న ఆలోచనతో స్థానిక టిడిపి నాయకులను వెంటబెట్టుకొని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వద్దకు వెళ్లినట్లు సమాచారం. షాపులకు నిర్ణయించిన అద్దెలను ఇక నుండి ప్రతినెల చెల్లిస్తామని వేలం లేకుండా తమకే కేటాయించాలని ఎమ్మెల్యే వద్ద ప్రాధేయపడినట్లు తెలిసింది. నామమాత్రపు కాకుండా అద్దెలు పెంచి కార్యనిర్వాహణాధికారి నిర్ణయం ప్రకారం దేవస్థానం అభివృద్ధికి సహకరించండి అని సున్నితముగా ఎమ్మెల్యే చెప్పి పంపినట్లు తెలిసింది. షాపులను వేలంలో దక్కించుకునేందుకు అనేకమంది బుధవారం ఉదయం దేవస్థానమునకు వచ్చారు. వేలం వాయిదా పడినట్లు తెలియడంతో నిరాశతో వెనుతిరిగారు.

ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోనిరైతు సోదరు లందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని సీతా నాగులవరం, చెన్నారెడ్డి పల్లె గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రబి సీజన్లో సాగుచేసిన పంటలైన వరి, జొన్న, సెనగ, కంది, మిరప, మొక్కజొన్న పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వర్తిస్తుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఓబయ, బైక్ లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర,శంకర్,విష్ణు, శివప్రియ గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

సమగ్ర పశు గణన సర్వే

విశాలాంధ్ర-కొండపి : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పశు గణన సర్వే కార్యక్రమంలో భాగంగా కొండపి ఏడిఏ కార్యాలయం పరిధిలో అక్టోబర్ 25 నుంచి సర్వే చేస్తున్నట్లు కొండపి ఏడిఏ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. పశువు గణన సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు బుధవారం నాటికి 10% సర్వే పూర్తయినట్లు తెలిపారు. కొండపి ఏడిఏ కార్యాలయం పరిధిలోని కొండపి పొన్నలూరు సింగరాయకొండ మండలాల్లో 21 మంది ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశుగణన ఏ మేరకు జరుగుతుందనే విషయమై ఎప్పటికప్పుడు ఆరు మంది సూపర్వైజర్లు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. 2025 ఫిబ్రవరి 25 వరకు పశుగణన జరుగుతుందని తెలిపారు. ఆవులు ఎద్దులు గేదెలు మేకలు గొర్రెలు, కోళ్ళు తదితర 16 కేటగిరీల్లో గణన చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మినీ గోకులాలకు సంబంధించి కొండపి సింగరాయకొండ పొన్నలూరు మండలాల పరిధిలో 236 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ శాఖ ఆధ్వర్యంలో మినీ గోకులాలు పెద్ద రైతులకు నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు సంబంధించి పశువులకు కృత్రిమ గర్భధారణకు ఉచితంగా సేమన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు తెలిపారు. పెట్లూరులో నిర్వహించే పశు వైద్య శిబిరం గురించి త్వరలో రైతులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల మండలంలోని గంగంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు పొగాకు బదులు ప్రత్యమ్నయ పంటలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పొగాకు బదులు పప్పు శనగ, కంది, మినుము లాంటి పంటలను సాగు చేసి నట్లయితే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని తెలిపారు. పొగాకు సాగు చేయడం వలన పొగాకు బయట దేశాలకు ఎక్స్పోర్ట్ ఆగి పోతే రైతులు సరిఅయినాన ధర లేక నష్ట పోతారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

విశాలాంధ్ర-దర్శి : ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య దర్శి నియోజకవర్గ 16 వ మహాసభలను పొట్టి శ్రీరాములు కాలేజీలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకి ముఖ్య అతిథిలుగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ హాజరై మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారం విద్యార్థుల పోరాటం వల్లే జరుగుతుందని. దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అన్నారు. 89 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్య విధానాం వలన అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమవుతున్నారని ఈ విధానానికి వ్యతిరేకంగా దర్శి నియోజకవర్గంలో పోరాటాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో సుమారుగా 70 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారని. గతంలో యువగళం పాదయాత్రలో నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం 77 ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మటిక్ చార్జీలను విడుదల చేయాలని అన్నారు. మహాసభలలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు, కే హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, కే బాలయ్య, పాల్గొని ప్రసంగించారు. ముందుగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మహాసభ ప్రారంభం సందర్భంగా పెద్దిరాజు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గొంగటి.స్టాలిన్, సురేంద్ర, కొరివి.అనిల్, జోయల్, ఆర్.చందు, శిరీష,అపర్ణ, సుధారాణి, సావిత్రి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఎం. అంజల కోరారు. నవంబర్ 11లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నవంబర్ 14 నుంచి 2 నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని చెప్పారు. స్టై ఫండ్, ఉచిత మెటీరియల్ అందించబడునని చెప్పారు. అభ్యర్థులను డీఈడీ, బిఈడీలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని తెలి పారు. అర్హులైనఅభ్యర్థులు తమ బయో డేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డీఈడి, బిఈడీ మార్కు లిస్ట్ జిరాక్స్ కాపీలు, రెండు పాస్ ఫోటోలను సమర్పించాలని కోరారు. పాత గవర్నమెంట్ వైద్యశాలలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయ్యాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 08592-231232, 9989285530, 8985090926లను సంప్రదించాలని కోరారు.

నిత్యవసరాల ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-పామూరు : నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం తప్పదని ఆ మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి బుధవారం మండల కమిటీ సమావేశం సయ్యద్ గౌస్ భాష,అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన భారాలు మోపుతుందని, బిజెపి అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వాల నడుస్తున్నాయని అన్నారు.. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని ప్రజలపై అధిక భారం మోపిందన్నారు. ఇసుక ధర పెరగడంతో కార్మికులకు పని లేకుండా పోయిందని అన్నారు. మహిళలు, పిల్లలపై, అత్యాచారాలు పెరిగాయని, దళితులపై దాడులు పెరిగాయని ,నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఈ సమస్యలపై పోరాటాలు తప్పదన్నారు. సమావేశంలో ఎం రామయ్య, ఎస్.కె ఖాదర్బాషా ,కే శంకర్, యాటవీర నారాయణ, ఎస్ కె అల్లాబక్ష , పాల్గొన్నారు.

ఫలించిన మున్సిపల్ కార్మికుల పోరాటం

విధులలోకి చేరనున్న మున్సిపల్ కార్మికులు



విశాలాంధ్ర-మార్కాపురం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 22 రోజులుగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికులు పట్టుదలతో రిలే దీక్షలు నిర్వహిం చడం జరిగింది.కార్మికులు మొక్కవోని దీక్షతో పోరాటాన్ని కొనసాగించడంతో దిగొచ్చిన ప్రభుత్వం తొలగించిన కార్మికులను రెండు రోజుల్లో విధుల్లో తీసుకుం టామని హామీతో రిలే దీక్షలను, పోరాటాన్ని బుధవారం ముగిం చడం జరిగింది. దీక్షల ముగింపు సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాటం వల్ల విజయం సాధించడం జరిగిందని, కార్మికుల పోరాట స్ఫూర్తిని ఆయన అభినందించడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి డీకే ఎం రఫీ మాట్లాడుతూ కార్మికుల పోరాటం సందర్భంగా సహకరించి సంపూర్ణ మద్దతు నించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు ,పట్టణ ప్రజలకు పోరాటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శిడి సోమయ్య, సిఐటియు జిల్లా నాయకులు బి వెంకట్రావు, యూనియన్ అధ్యక్ష కార్య దర్శులు కే సుబ్బరాయుడు, జి హరి , షబ్బీర్ కనకయ్య యూసఫ్ రమణ నాగయ్య సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రీసర్వేపై అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో గ్రామసభను బుధవారం నిర్వహించారు. సభకు హాజరైన ఎంపీడీవో బి సురేష్ మాట్లాడుతూ రీసెర్వేపై అభ్యంతరాలను తెలుపుకుంటే పరిశీలన జరుగుతుం దన్నారు. సమస్యలపై రైతులు అర్జీలు అందజేశారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ను ఎంపీడీవో సురేష్ పరిశీలించారు. రాష్ట్ర టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సెక్రటరీ రాంప్రసాద్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ సర్పంచ్ గోళ్ళ మాల్యాద్రి, సీనియర్ నాయకులు చుంచు కొండయ్య, వీఆర్వో దుద్దుకూరి శీను పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పొన్నలూరు : గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనుక్ హెచ్చరిం చారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించిన జూదము కోడి పందాలు పలు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

బెల్ట్ షాపులపై దాడి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని గలిజేరుగుళ్ల, స్థానిక ఆర్వేనగర్ జంక్షన్లలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎస్సై రవీంద్రారెడ్డి తన సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గలిజేరుగుళ్లలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒకరిని, జంక్షన్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 57 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎంపీడీవో చొరవతో క్షతగాత్రుడికి వైద్యం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాం తకం మండలపరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ చొరవతో క్షతగాత్రునికి వైద్య సేవలు అందాయి. త్రిపురాంతకం ఎంపిడిఓ రాజ్ కుమార్ విధినిర్వహణలో భాగంగా కుంటవైపు నుండి త్రిపురాంతకం కార్యాలయానికి బయల్దేరాడు. అదే క్రమంలో గుంటూరు నుంచి అనంతపురం వెళ్తున్న శ్రీనివాసరెడ్డి దూపాడు వద్ద అదుపుతప్పి బైకుపై నుండి జారి పడి తీవ్రగాయాలు అయ్యాయి. అయితే అది గమనించిన ఎంపిడిఓ రాజ్ కుమార్ క్షత గాత్రుని పైకి లేపి కూర్చోబెట్టాడు. అనంతరం దూపాడు వైద్యశాల సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న దూపాడు వైద్యశాల డాక్టర్ బ్రహ్మ తేజ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీనివాసరెడ్డిని హై వే అంబులెన్స్ సహాయంతో వినుకొండ తరలించారు. ఘటనా స్థలానికి దూపాడు సర్పంచ్ అనుష రమేష్ క్షత గాత్రుడిని పరామర్శించారు.

డిప్యూటీ డీఈవోకు సన్మానం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మార్కాపురం డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్ను పుల్లల చెరువు హైస్కూల్, ఉపాధ్యాయులు, వెలుగు ఏపీఎం నూనె వెంకటయ్య, నాయుడుపాలెం ఎంపిటిసి పెద్దిటి వెంగయ్య, ఎంఈవో కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. పుల్లల చెరువు ఎంఈవో1 గా ఉన్న శామ్యూల్ జాన్ను మార్కాపురం డిప్యూటీ డీఈవోగా ఉన్నతాధికారులు నియమించారు. డిప్యూటీ డీఈవోగా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య

విశాలాంధ్ర-తాళ్లూరు : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత చదువుకున్న వారందరిపై ఉందని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వయోజన విద్యాశాఖ, డిఆర్డీఏ ద్వారా ఉల్లాస్ అనే కార్యక్రమంపై వాలంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా ఎంఈవో జి సుబ్బయ్య మాట్లాడుతూ విద్యప్రాధాన్యత అవశ్యకత గురించి మహిళలకు ఎంతైనా ఉందని తెలిపారు. ఎంపీడీవో కె.సుందర రామయ్య మాట్లాడుతూ పొదుపు గ్రూపు మహిళల్లో అనేకమంది సంతకం మాత్రమే. నేర్చుకున్నారని, చదవటం రాక పోవటం వల్ల సమస్యలు వస్తున్నాయని, ప్రతి ఒ క్కరూ చదువు నేర్చుకుని సంతకం పెట్టే విధంగాతీర్చి దిద్దాలన్నారు. వెలుగు ఏపిఎం దేవరాజ్ మాట్లాడుతూ మొదటి విడతగా నిరక్షరాస్యులైన 660 మందికి చదువు నేర్పించేకార్యక్రమం చేపట్టామని చెప్పారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం, తూర్పు గంగవరం, నాగంబొట్లపాలెం, రామభద్రాపురం, మల్కాపురం గ్రామాల్లో ఉ ల్లాస్ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. వీరికి చదువు నేర్పేందుకు 66మంది వాలంటీర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నవంబర్ 6నుండి వచ్చే ఏడాది మార్చి 15వరకు వాలంటీర్లు వయోజనులకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. వాలంటీర్లకు ఏవిధమైన పారితోషకం ఉండదని పూర్తిగా ఉచితంగా విద్యనేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజనవిద్య సూపర్వైజర్ ఎన్ వెంకటరెడ్డి, అంగనవాడీ సూపర్ వైజర్ జ్యోతి, వెలుగు సీసీలు మోహన్, సుచీంద్ర, వాలంటీర్లు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు లైన్‌ల మరమ్మతులతో సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులోని విద్యుత్తులైనుల మరమ్మతుల వలన బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ అధికారులు సిబ్బంది నూతన స్తంభాలు ఏర్పాటు చేసి లైనులకు మరమ్మతులు నిర్వ హించారు. దీని ద్వారా నాణ్యమైన వి ద్యుత్తు సరఫరా అవుతుందని డిఈఈ రమేష్‌బాబు తెలిపారు. మరమత్తుల పనులలో విద్యుత్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారిగా సన్నపురెడ్డి

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మండల వ్యవసాయ అధికారిగా సన్నపురెడ్డి రామ్మోహన్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం జాతీయ ఆహార భద్రతా మిషన్ ద్వారా రాయితీ శనగల నగదు రూ.7.32 లక్షలు దుర్వినియోగం అయినందున సస్పెండ్ అయ్యారు. నగదును ప్రభుత్వానికి తిరిగి చెల్లించినందున పర్చూరు మండల వ్యవసాయ అధికారిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రామ్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

కౌశల్ 2024 పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల : భారతీయ విజ్ఞాన మండలి,సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న కౌశల్ 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్‌ను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం బుధవారం చీరాల్లోని విఆర్ఎస్ వైఆర్ ఎన్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదివే 8,9,10 విద్యార్థులకు క్విజ్,పోస్టర్,రీల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి క్విజ్‌కి తరగతికి ముగ్గురు చొప్పున 9 మంది విద్యార్థులు, పోస్టర్,రీల్స్‌కి తరగతికి ఇద్దరు చొప్పున ఆరుగురు విద్యార్థులు మొత్తం ఒక్కొక్క పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ నెల15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 20,21,22 తేదీల్లో,జిల్లా స్థాయిలో డిసెంబర్ 6న ఆన్లైన్ లోను రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 30వ తేదీన విజయవాడలోను పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎంఈవో పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు,ఏఎంవో మోజెస్,జిల్లా కౌశల్ కో-ఆర్డినేటర్ పి.పూర్ణ చంద్రరావు,జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, సైన్స్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, సంజయ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శ్రమదానం

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారి ఆధ్వర్యంలో రేపల్లె ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో విద్యార్థులచే శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వీర రాఘవయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శ్రమదానంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. శ్రమతో నాస్తి దుర్భిక్షం ప్రతి ఒక్కరూ శ్రమ పడాలి,తోటివారికి సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్.దాసు నేతృత్వంలో విద్యార్థులు రేపల్లె వైద్యశాలలో పిచ్చి మొక్కలు,ముళ్ళపదలను తొలగించి ఆవరణను శుభ్రం చేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పరిశుభ్రత,పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించారు. వీధులకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి,శుభ్రం పరిచారు. స్కూల్ ఆవరణలో,అంగన్వాడీ కేంద్రంలో,పల్లెప్రకృతి వనంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పిచ్చి మొక్కలను,చెత్తను దగ్గరుండి శుభ్రం చేయించారు. గ్రామంలో తడి, పొడి చేత నిర్వహణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ సేకరించిన తడి పొడి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పొడి చెత్తను,తడి చెత్తను వేరు చేసి తడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ పారిశుధ్యం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శాస్త్రి,గోలి రామ శేషగిరిరావు,మాజీ ఉప సర్పంచ్ ఆరేపల్లి వీరబాబు,ఆరేపల్లి నాగరాజు,కనపర్తి రవి కిరణ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించండి : కమిషనర్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని భవన,ఖాళీ స్థల,వ్యవసాయ భూమి యజ మానులు సర్వే సిబ్బందికి సహకరించవలసిందిగా మున్సి పల్ కమిషనర్ కే.సాంబశివరావు కోరారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్బన్ రీ సర్వే పథకంలో భాగంగా పట్టణ పరిధిలో రీసర్వే నిర్వహించబడుతున్నదని కావున భవన ఖాళీ స్థలాల యజమానులు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి రీ సర్వే చేసే సమ యంలో ఇంటి దస్తావేజులు,రికార్డుల పత్రాలు, చూపించి సర్వేకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

కత్తెర పురుగుపై అప్రమత్తత అవసరం

వ్యవసాయాధికారి వెంకటకృష్ణ

విశాలాంధ్ర - అద్దంకి : మొక్కజొన్నలో కత్తెర పురుగుపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం దామావారిపాలెంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నలో అక్కడక్కడ కత్తెర పురుగు పంటను నష్టపరచడం గమనించడం జరిగిందని తెలిపారు. దీని నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజొయేట్ మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. మందులు పిచికారి చేసుకొనేటప్పుడు మొవ్వు సుడులు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. శనగ, మొక్క జొన్న,మినుము,వరి పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా చేయించుకోవాలని సూచించారు. రాయితీపై శనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉద్యాన శాఖ అధికారిని దీప్తి మాట్లాడుతూ బిందు తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ సహాయకులు పొలదుగు శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,దామా శ్రీనివాసరావు,దామా వెంకటరావులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బల్లికురవ : ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి హరిబాబు (60) సంవత్సరాలు బుధ వారం మధ్యాహ్నం పొలం పనుల నిమిత్తం రోడ్డు పక్కన నడుచుకుంటూ పొలం వెళుతుండగా చెన్నుపల్లి వైపువెళ్తున్న ఆటో ఎనకనుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వినుకొండ నుంచి గొర్రెలను తీసుకువచ్చి బల్లికురవలో దించి తిరిగి వినుకొండ వెళ్తున్న నాలుగు చక్రాల ఆటో బల్లి కురవ నుండి చెన్నుపల్లి వెళ్లే రహదారి మధ్యలో నడిచి వెళుతున్న హరి బాబును ఢీ కొట్టింది. ఎస్సై జీవి చౌదరి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హరిబాబు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కమిషనర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ అబ్దుల్ రషీద్‌ను చీరాల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. చీరాల మునిసిపాలిటిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపి ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మువ్వల వెంకట రమణారావు,అరవపల్లి కుమార్,తడవర్తి చంద్రశేఖరరావు,మేడికొండ భరణీరావు,కె.ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి

సీఎంఎండీసీహెచ్ కొండయ్య

విశాలాంధ్ర - చీరాల : పట్టణ ప్రజల పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పనిచేస్తుందని సీఎంఎండీసీహెచ్ కొండయ్య అన్నారు.గురువారం మెప్మా కార్యాలయంలో విలేకర్లతో కొండయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజల పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని,గతం ప్రభుత్వం కన్నా మరింతగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందన్నారు.గత ప్రభుత్వంలో మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఐదు లక్షలకు పెంచిందని,దీనివలన మహిళ పొదుపు సంఘాల సభ్యులకు అదనంగా లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యక్తిగత రుణాలు గతంలో రెండు లక్షల వరకు ఉంటే ప్రస్తుత ప్రభుత్వం నాలుగు లక్షలకు పెంచిందన్నారు.డ్వాక్రా సంఘంలో సభ్యురాలై వుండి తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న వ్యాపారం చేసుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వారి స్థాయిని బట్టి నాలుగు లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందని, తీసుకున్న రుణం మూడేళ్ల కాలపరిమితిలోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు.కావున డ్వాక్రా లోనూ పొందాలంటే స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో సంప్రదించాలని ఆయన కోరారు.

నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మండలంలోని ఈపురుపాలెం కాలువకట్ట,స్వర్ణ రోడ్డు కాలువ కట్టలపై నివసించే యానాదులకు 15 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏరియా కో-ఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్ మాట్లాడుతూ విజయవాడతో పాటు బాపట్ల జిల్లా లంక గ్రామాలలో ఇటీవల సంభవించిన వరదలతో నష్టపోయిన ప్రజలకు విస్తృత సేవలు అందించినట్లు తెలిపారు. టీడీపీ నాయకులు గంజి పురుషోత్తం,ఆర్ఐ కొనిదెల నాగకుమార్, వీరబాబు,జి.సంజీవ్ కుమార్,వెంకటేశ్వర్ల రెడ్డి, జి.బ్రహ్మయ్య,డీబీఆర్సి రీజనల్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నయాగరా ఇండస్ట్రీస్ అధినేత నాగమల్లేశ్వరరావు మృతి

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణానికి చెందిన ప్రముఖ పద్మశాలి పారిశ్రామికవేత్త,ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత,నయాగరా ఫైల్స్ ఇండస్ట్రీస్ అధినేత లయన్ పోలిశెట్టి నాగమల్లేశ్వరరావు(92)మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతికి పలువురు ప్రగాఢ సానుభూతి,సంతాపాలను వ్యక్తం చేశారు. రేపల్లె పద్మశాలి సంఘం అధ్యక్షులు మునగాల నాగమల్లేశ్వరరావు,కార్యదర్శి ఆర్.వి కాశేశ్వరరావు, సహాయ కార్యదర్శి జివి నాగేశ్వరరావు,కోశాధికారి న్యాయవాది జేఎస్ నాగరాజు, పద్మశాలియ ప్రొఫెషనల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు,రేపల్లె పట్టణ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు,ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మేనేజర్ కే.శోభన్ బాబు,మాజీ అధ్యక్షులు కెవి నాంచారరావు,రేపల్లె మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరు శ్రీనివాసరావు, రేపల్లె లైన్స్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్యులు ఏవి సుబ్బారావు, మాజీ ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు,రేపల్లె పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్,ఎంపీ కృష్ణ ప్రసాద్,మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు,మాజీ ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య, రేపల్లె పట్టణ సీపీఐ నాయకులు పి.నాగాంజనేయులు,గొట్టిముక్కల బాలాజీ, కనిగంటి రమేష్ నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

చిరు ధాన్యాల పంటలను సాగు చేయాలి

ఏడీఏ బాలాజీ నాయక్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని కోనపల్లి, శింగసానిపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు చిరు ధాన్యాల పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సాగును ప్రోత్సహించుటకు ఎఫ్ ఎన్ ఎస్ క్లస్టర్ లో భాగంగా వేదవతి రకం రాగులను 50శాతం రాయితీ పై పంపిణీ చేశారు. ఈ రకం రాగులు అగ్గి తెగులును తట్టుకొని అధిక దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. లోకల్ రాగి విత్తనలు వాడిన పొలాల్లో అగ్గి తెగులును గమనించటం జరిగిందని, దీని నివారణకు ఎకరాకు 400 ఎంఎల్ ఫుజివన్ మందును పిచికారి చేసినట్లయితే అగ్గి తెగులును నివారించవచ్చని చెప్పారు. మొక్క జొన్న పైరును విత్తనోత్పత్తి కింద సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీకి, పంట సాగు చేసే రైతులకి మధ్యన అగ్రిమెంటు రాసుకోవాలని, అలా అగ్రిమెంటు రాయని పక్షంలో విత్తనోత్పత్తి సాగును చేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, ఎంపీఇఓ బేబీ, రైతులు పాల్గొన్నారు.

కొమ్మవరం చేపల చెరువు వేలం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఈదర పంచాయతీ పరిధిలో గల కొమ్మవరం గ్రామ చేపల చెరువుకు వేలంపాట 15 లక్షల60వేలకు ఈదర గ్రామానికి చెందిన బో రెడ్డి వెంకటనారాయణ రెడ్డి పాట దక్కించుకున్నాడు. ఈదర పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఆ గ్రామ సర్పంచి వంగల పద్మావతి అధ్యక్షతన వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎల్ పి ఓ ఆర్ పద్మావతి హాజరైనారు. కొమ్మ వరం గ్రామ సర్వేనెంబర్78,80,81 లలో విస్తీర్ణం 82 ఎకరాల చెరువుకు వేలంపాట నిర్వహించారు. ప్రభుత్వం మద్దతు ధర 15, లక్షల 50 వేలు కాగా, వేలంపాటలో ఐదు మంది డిపాజిట్ కట్టి పాల్గొన్నారు. ఈ వేలం పాటలో బో రెడ్డి వెంకటనారాయణ రెడ్డి 15 లక్షల 60వేలకు పాట దక్కించుకున్నాడు. ఈ చెరువుకు2024-2025 2025-2026-2026-2027- మూడు సంవత్సరాల పాటు అనుమతి పొంది ఉన్నాడు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఆర్ జనార్దన్, పంచాయతీ కార్యదర్శి జె శ్రీనివాసరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి శివ నాగాంజలి, గ్రామస్తులు వంగల శ్రీనివాసరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, అబ్బని అంజిరెడ్డి, తోట రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

-బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు

-ఎస్సై ప్రేమ్‌కుమార్

విశాలాంధ్ర-కొండపి : స్థానిక మద్దులూరు రోడ్లో అక్రమంగా మద్యం సీసాలు తీసుకొని వెళున్న బెల్ట్ షాపు నిర్వాహకుడిని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపి సమాచారం మేరకు మద్దులూరు రోడ్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం రాత్రి చలువాది కోటేశ్వరరావు 15 హైదరాబాద్ బ్లూ బాటిల్ మద్యం సీసాలను తీసుకుని వెళున్నాడు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కోటేశ్వరరావు మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్న , బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

విత్తనశుద్ధి ఎంతో మేలు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతల, ప్రాసంగులపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విత్తనం మోతాదు శనగలు 30,35 కిలోలు వాడుకోవాలి,విత్తనాన్ని విత్తుకునే ముందు ప్రతి కిలో విత్తనానికి 10 గ్రాములు ట్రైకోడెర్మావిరిడితో ఇతర శుద్ధి చేయడం వలన విత్తనం ద్వారా నేల ద్వారా వ్యాపించే వ్యాధులను చాలావరకు అరికట్ట వచ్చు 15 గ్రాములు విటావాక్స్ పవర్ కార్బాక్సిన్ థైరాంతో వాడి కూడా విత్తన శుద్ధి చేయవచ్చు మొదట సిలింద్ర నాసినేని తర్వాత డ్రైకోడెర్మాను వాడి విత్తన శుద్ధి చేయాలన్నారు.దీని వలన ఎండు తెగులు తుప్పు తెగులు (కుంకుమ) అరికట్టవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సూపర్ వెట్నజర్ జి.రమణయ్య,వీఏఏ మౌనిక పిహెచ్ఏ రాణి,సుకన్య,సేంద్రియ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ.సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	"1.శ్రీమతి కోవెలకుంట్ల కోటేశ్వరమ్మ భర్త కె. సాంబశివరావు (రుణగ్రహీత), 2. శ్రీ కోవెలకుంట్ల సాంబశివరావు తండ్రి కె. యర్రయ్య (సహ-రుణగ్రహీత). ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ హెచ్.నం:6-55, కంబాలపాడు (వి), పొదిలి (ఎం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523240. అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000189 "	05.09.2024	01.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.5,58,425/- (ఐదు లక్షల యాభైఎనిమిది వేల నాలుగు వందల ఇరవైఐదు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి, పొదిలి ఎస్.డి, పొదిలి మండలం, పొదిలి నగర పంచాయితీ ప్రాంతం, కంబాలపాడు గ్రామకంఠం, ఎస్.నం.:303/2, 64.88 చదరపు గజాల స్థలం, ఇందులో 224 చదరపు అడుగుల ఆర్.సి.సి భవనం, డోర్ నెం:5-170, అసెస్‌మెంట్ నెం:1191005530. తూర్పు: కోవెలకుంట్ల పెద్ద బాల గురువయ్య ఇల్లు పశ్చిమం: పంచాయతీ రోడ్ ఉత్తరం: కోవెలకుంట్లశివయ్య ఇల్లు, దక్షిణం: కోవెలకుంట్ల బాలగురువయ్య ఇల్లు . ఈ సరిహద్దుల పరిధిలో 64.88 చదరపు గజాల స్థలం. ఇందులో అన్ని ఫిక్చర్‌లు మరియు అనుభవ హక్కులతో 224 చదరపు అడుగుల ఆర్.సి.సి. భవనం. సెటిల్‌మెంట్ డీడ్ నెం: 6847/2023 తేదీ 02/08/2023, ఎస్.ఆర్.ఓ పొదిలి."		
2	"1.శ్రీ మేదిన బ్రహ్మారెడ్డి తండ్రి ఎం.సాంబిరెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి మేదిన విజయమ్మ భర్త మేదిన సాంబిరెడ్డి (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ హెచ్.నం: 3-32-3, రాజుబంగారుపాలెం (వి), చినగంజాం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523135. అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000018 "	05.09.2024	01.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.6,38,353/- (ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల యాభైమూడు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: "బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి, అమ్మనబ్రోలు ఎస్.డి, చిన్నగంజాం గ్రామం మరియు మండలం, హెచ్/ఓ రాజుబంగారుపాలెం పంచాయతీ ప్రాంతం, చిన్నగంజాం గ్రామం, సర్వే నం:290/8, రాజుబంగారుపాలెం గ్రామం మైనర్ పంచాయతీ ఆస్తి సరిహద్దులు: తూర్పు: మేదిన విజయమ్మ మిగిలిన స్థలం, పశ్చిమం: మేదిన వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: సుర్ని శీనివాసులు రెడ్డి స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని దారులు, అనుభవ హక్కులతో ఆర్.సి.సి. దాబాతో గల 193.6 చదరపు గజాల స్థలం. సెటిల్‌మెంట్ డీడ్ నెం:2469/2022 తేదీ 17/10/2022, ఎస్.ఆర్.ఓ అమ్మనబ్రోలు."		
3	"1. మిట్టా ఓబులు నాయుడు తండ్రి ఎం.ఓబులయ్య (రుణగ్రహీత), 2.శ్రీమతి మిట్టా స్రవంతి భర్త మిట్టా ఓబులునాయుడు (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డి.నం. 1-191, వీరపల్లి (వి), ఉలవపాడు (ఎం), ప్రకాశం జిల్లా, ఎపి-523292. అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000026 "	05.09.2024	02.11.2024 & తేదీ :29.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.8,65,696/- (ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఆరువందల తొంభైఆరు రూపాయలు మాత్రమే)
	"ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి., సింగరాయకొండ ఎస్.డి., , ఉలవపాడు మండలం, వీరపల్లి గ్రామం మరియు పంచాయతీ, వీరపల్లి గ్రామం సర్వే నం: 148/1, డోర్ నెం:1-161, అసెస్‌మెంట్ నం:632, ఆర్.సి.సి. ఇల్లు మరియు స్థలం సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు- ఈ దిశగా 22.6 అడుగులు, పడమర: కొప్పోలు అరుణ కుమారి ఇల్లు- ఈ దిశగా 22.6 అడుగులు, ఉత్తరం: పంచాయతీరోడ్డు - ఇటువైపు 58.2 అడుగులు, దక్షిణం: తాటితోటి నాగేశ్వరరావు ఇల్లు-ఇటువైపు 58.2 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 145.2 చదరపు గజాలు లేదా 121.968 చ.మీ.ల స్థలం. ఇందులో అన్ని దారి మరియు అనుభవ హక్కులతో 585 చదరపు అడుగుల ఆర్.సి.సి దాబా ఇల్లు,"		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 07.11.2024, ప్రదేశము : ప్రకాశం

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పొగాకు రైతులు జాగ్రత్తలు పాటించాలి

కొండపి పొగాకు వేలం కేంద్రం అధికారి జి సునీల్ కుమార్

విశాలాంధ్ర-కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రం పరిధిలో పొగాకు నారుమళ్లు సాగు చేసిన యజమానులు అధిక వర్షాలకు పొగాకు నారుమడులు దెబ్బతినకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కొండపి పొగాకు వేలం కేంద్రం అధికారి జి సునీల్ కుమార్ సూచించారు. కొండపి పొగాకు వేలంకేంద్రం పరిధిలోని జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామంలో బుధవారం పొగాకు నర్సరీ పెంపకం దారులకు శిక్షణ కార్యక్రమం మరియు పొగాకు పంట నియంత్రణ మరియు ప్రత్యామ్నాయ పంటలు మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేపి వేలం నిర్వహణాధికారి జి. సునీల్ కుమార్ పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమానికి ముందు పొగాకు బోర్డు సాంకేతిక సిబ్బంది, ఐటీసీ పొగాకు శాస్త్రవేత్తలు మరియు వ్యాపార ప్రతినిధులు అందరూ కలిసి పైడిపాడు, చతుకుపాడు, మరియు కామేపల్లి గ్రామాలలోని పలు పొగాకు నర్సరీ లను సందర్శించటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అధిక వర్షాలలో పొగాకు నర్సరీ యాజమానులు తీసుకోవలసిన అనేక జాగ్రత్తలను గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా పొగాకు శాస్త్రవేత్త శ్రీ .పిల్ల వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ నర్సరీ యాజమానులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ రకాలైన సమస్యలు, అనగా కుళ్ళు తెగులు, బొబ్బ తెగులు, మరియు కలుపు మొదలైన సమస్యలను వాటి యాజమాన్య పరిష్కారాలను కూలంకుషంగా వివరించడం జరిగినది. అనంతరం నర్సరీ రైతులు అడిగిన పలు సమస్యలను కూడా సమాధానం చెప్పడం జరిగినది తదుపరి వేలం నిర్వహణ అధికారి శ్రీ జి సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ రైతులు తమకు ఇచ్చిన కోటా మేరకే పండించాలి. అధిక విస్తీర్ణం లో నాటడం, అధికంగా పండించడం చేయరాదు. రైతులు కొత్తగా అనధికార బారన్ లు నిర్మించరాదని మరియు అనధికార పొగాకు సాగు చేయరాదని తెలిపారు. రైతులు సిఫారసు చేసిన అధిక దిగుబడినిచ్చే వంగడాలను మాత్రమే సాగుచేయాలి. రైతులు లోతట్టు ప్రాంతాలలోనూ, చవుడు నేలల్లో పొగాకు పంట పండించరాదు. పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మిరప, కంది మొదలైన పంటలు పండించడం ద్వారా పొగాకు మార్కెట్ లో ఒడిదుడుకులు ఎదురైనా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. పర్యావరణ పరిరక్షణలో భాగం గా ప్రతి పొగాకు రైతు వారి బారన్ దగ్గర పది మొక్కలు నాటవలసిందిగా కోరారు.

2024–25 పంట కాలానికి సంబంధించిన ప్రొడక్షన్ పాలసీ ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొగాకు శాస్త్రవేత్త పైలా వెంకటేశ్వరరావు, ఐటీసీ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, పోలిశెట్టి కంపెనీ మేనేజరు ఆర్ల .రామాంజనేయులు, పైడిపాడు గ్రామ సర్పంచి నాగినేని భాస్కర చౌదరి మరియు పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

అలవలపాడులో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమట గంగవరం మరియు అలవలపాడు గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతుల పొలాలు పరిశీలించి తదుపరి గ్రామసభలు నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించి పురుగులు మరియు తెగులు నివారణకు సంబంధించి సమాచారమును రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుతం కంది మరియు పొగాకు పంటలు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలను గ్రామ రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు మరియు వాటి ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

వీధిలైట్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కె అగ్రహారం గ్రామంలో మరమ్మతులకు గురైన వీధి లైట్లను గ్రామ సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ బాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయని ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో వెంటనే వాటికి మరమ్మతులు చేయించడం జరిగిందని అన్నారు. పూర్తిగా పనికిరాని వీధిలైట్లను తీసివేసి నూతన వీధి లైట్లను ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. గ్రామంలో ఏ చిన్నపాటి సమస్య వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకొచ్చిన యెడల సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వంగపాటి రామాంజనేయులు పాల్గొన్నారు.

'వీర గాథ'విజేతలకు సర్టిఫికెట్లు అందచేత

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని లింగారెడ్డి కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వీర గాథల పోటీల పరీక్షలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కే మౌలాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉపాధ్యాయుడు మాట్లాడుతూ దేశ సైనికుల సాహసాలను, వీర గాథలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో ధైర్య సాహసాలు, దేశభక్తి, స్ఫూర్తి లాంటి మంచి లక్షణాలు అలవడేందుకు ప్రభుత్వం నాలుగు ప్రాజెక్ట్ ల ద్వారా విద్యార్థులకు అవగాహన ఉండేలా పోటీ పరీక్షలను పాఠశాల ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు పోయెమ్, డ్రైవింగ్, పారాగ్రామ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా శాఖ వారు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్లు విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్కే మౌలాలి సర్టిఫికెట్పొంది విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయుడు ఎస్.కెశక్షావలి పాల్గొన్నారు.

మొక్క జొన్న ఆరబోతలో మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : మొక్కజొన్న కోతలో, ఆరబోతలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రసాదరావు కోరారు. మాధవరం, శివరాంపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న ప్రస్తుతం మార్కెట్లో రూ. 2200 నుంచి రూ. 2300 వరకు ఉన్నదని మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తే దిగుబడులు మరింతగా వస్తాయని చెప్పారు. రైతులు సూక్ష్మ పోషకాలు అయిన జింక్, జిప్సం బోరాన్ సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. వీఏఏలు సుధీర్, నాగరాజులు పాల్గొన్నారు.

జాతీయసేవా పథకం ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థుల జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని బుధవారం శీలంవారిపల్లి గ్రామంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజుకొక కార్యక్రమం వారం రోజుల పాటు శీలంవారిపల్లి గ్రామంలో నిర్వహిస్తారని (ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు విద్యార్థులు తయారు చేసిన వానపాములు,ఎరువులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీవిద్యా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, విద్యార్థులు, సర్పంచ్ షేక్ బుజ్జి, ఉపసర్పంచ్ తీకనం బాబురావు,మాజీ ఎంపీటీసీలు మునగాల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి,వెంకటాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'హలో మాదిగ-చలో ఒంగోలు' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఈ నెల 11వ తేదీన మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకాశం ఉమ్మడి జిల్లా మాదిగల సమ్మేళన ఆత్మీయ సభకు వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండల మాదిగ ఆత్మీయ సమ్మేళన ఆత్మీయ సభ వాల్ పోస్టర్స్ ను మండల అధ్యక్షులు బలభద్ర శీను మాదిగ నేదులపల్లి బెంజిమెన్ మాదిగ వీరి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ జేపీ రాజ్ మాదిగ పాల్గొని వాల్ పోస్టర్‌ను సిఎస్ కాలనీ నల్లమడగల ఉప్పలపాడు అరివేముల పెద్ద చెరువులపల్లి ఏకనాపురం ముల్లపాడు పలు గ్రామాల్లో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మీ సురుపోవు గురవయ్య సూరి సూరిబాబు అజయ్ బక్క దేవరాజ్ లక్కీ పోగు రవితేజ బక్క జోసఫ్ మామిడి విజయ్ సంగటి ప్రసాద్ భాస్కరరావు అంగలర్తి ఇమ్మానియేల్ దయన్న సంగటి అబ్రహం వై యాకోబ్ సుధాకర్ మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని పన్నూరు, వల్లాయపాలెం గ్రామాలలో పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణా కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దరిశి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. దరిశి సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రైతులంతా పొగాకును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పొగాకు సాగు చేయడం వలన గాలి, నీరు, భూమి కలుషితం అవుతున్నాయని దీనివలన శ్వాసకోశ, క్యాన్సర్, గుండె జబ్బులు వ్యాధులతో పాటు అనేకమంది మత్తుకు బానిసలు అవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ అధిక మొత్తంలో పొగాకు పంటను సాగు చేయడం వలన ఈ ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ, మారుతున్న మార్కెట్ ధరలకు రైతులు ఇబ్బంది పడతారని, మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను రైతులు సాగు తగ్గించుకోవాలని దీనికి ప్రత్యామ్నాయ అపరాల పంటలైన శనగ, మినుము, బొబ్బర్లు, ఉలవలు వంటి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్ర, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కలుపు జాతి నివారణ చేపట్టండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కందిలో వెర్రి తెగులు వైరస్ తగలకుండా రైతులు తగు చర్యలను చేపట్టాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ చూపించారు. మంగళవారం మండలంలోని మొగులూరు, పాపిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంటకు వెర్రి వైరస్ చూడటంతో మందులు లేనందున పంట దెబ్బతినే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేప నూనెను రెండు మిల్లీలీటర్లతో కలిపి పిచికారి చేయాలని ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ పద్ధతిని పాటించాలని,30 నుంచి 40 రోజుల వయస్సు ఉన్న పంటకు నీటిలో గంధకం కలిపి పిచికారి చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకం అధికారి అంజలి భాయ్, ఏఈఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడినప్పుడే బాధితుడికి న్యాయం

- ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర - చీరాల : నేరం చేసిన వ్యక్తికి చట్టపరంగా కోర్టులో శిక్ష పడినప్పుడే బాధితుడికి న్యాయం చేసినట్లని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు బుధవారం చీరాల అసిస్టెంట్ సేషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధా నేరస్తులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ 2017న జూలై 14న చీరాల ముంతావారి సెంటర్‌లో హోంగార్డు వేంకటేశ్వర్లు ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తుండగా థామస్ పేటకు చెందిన బోనిగల శ్యాంబాబును ఇద్దరు వ్యక్తులు బండి వెనుకగా వచ్చి తన చేతిలో ఉన్న ఇనుప రాడ్డుతో తలపై కొట్టగా శ్యాంబాబు బండితో సహా క్రింద పడిపోయాడని అంతట ముద్దాయిలు బండి దిగి, చంపు రా నా కొడుకుని అంటూ వారివద్ద ఉన్న కత్తులతో శ్యాంబాబుని గుండెలలో పొడిచినారని,అదిచూసిన హోంగార్డు వెంకటేశ్వర్లు పెద్దగా కేకలు వేయగా నిందితులు మోటార్ సైకిల్‌ను వదిలి పారి పోయారు.హోంగార్డు వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించగా పోలీస్ సిబ్బంది వచ్చి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. హెూంగార్డ్ వేంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి చీరాల ఒకటవ పట్టణ సీఐ వి.సూర్యనారాయణ కేసు నమోదు చేసి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా ముద్దాయి లను గుర్తించి వారు నేరం చేసినట్లు రుజువు చేసి,అరెస్ట్ చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు.ఈ కేసు విచారణ పూర్తయి నేరస్తులైన జొన్నలగడ్డ ప్రభుదాసు, జొన్నలగడ్డ అశోక్ కుమార్‌లకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రెండు వేలుజరిమానా,ఉప్పు రమేష్, సాతినేని శివపార్వతిలకు 5సంవత్సరాల కఠిన కారాగార శిక్షరెండువేలు జరిమానా,దేవిశెట్టి మస్తాన్ రావు,అరతోటి ప్రసాద్‌లకు,1 సంవత్సరం సాధారణ జైలు శిక్ష వెయ్యి జరిమానా విధిస్తున్నట్లు తీర్పు చెప్పారన్నారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా దర్యాప్తు అధికారులు భౌతిక ఆధారాలను కోర్టుకి సమర్పించి,ముద్దాయిలకి శిక్ష పడేలా చేసిన పోలీస్ అధికారులను,కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

15న సామూహిక సాగర హారతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : 2025వ సంవత్సరం జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభకు సన్నాహకంగా చీరాల మండలం వాడరేవు సముద్ర తీరంలో ఈ నెల 15వ తేదీ కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సహసంయోజక్ బండారు జ్వాలా నరసింహం తెలిపారు.ఆరోజు సాయంత్రం 4 గంటలకు భజన,5 గంటలకు కోజాగిరిలో ఆటలు ఆడటం,6 గంటలకు సాగర హారతి,అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బాలాజీ,గీత,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు 'మోపిదేవి' పరామర్శ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని గోకర్ణమఠంలో ఉన్న రాయల్ మెరైన్ రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఇటీవల జరిగిన విషవాయువులు లీక్ అయిన ప్రమాదంలో అస్వస్థతకు గురై కోలుకున్న మహిళ కార్మికులను బుధవారం ఎంపీ,టీడీపీ నేత మోపిదేవి వెంకటరమణరావు రొయ్యల కంపెనీని సందర్శించి వారిని పరామర్శించారు.జరిగిన ఘటన గురించి అయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళ కార్మికులకు జరిగిన సంఘటన బాధాకరమన్నారు.ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిజాంపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ జైనుల్లా సతీమణి మహాఫిరా (52) అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మోపిదేవి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.అయనతో పాటు ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు,ప్రసాదం వాసుదేవ,బోట్లు యూనియన్ అధ్యక్షుడు మోపిదేవి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు,పంచాయితీ ఉప సర్పంచ్ మార్కండేయులు,ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్,రొయ్యల కంపెనీ మేనేజ్మెంట్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరక్షరాస్యులను గుర్తించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు.బుధవారం నిజాంపట్నం లోని స్థానిక స్త్రీ శక్తి కార్యాలయంలో వయోజన విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వాలంటీర్లు అందరూ సమన్వయం చేసుకొని నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.నిరక్షరాస్యులను ఏ విధంగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి,ఎలా నిరక్షరాస్యులను గుర్తించాలి వారికి ఎలా శిక్షణ ఇవ్వాలి అనే దానిపై ఏపీఎం డి.మస్తాన్ రావు శిక్షణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బి.జ్యోతిలక్ష్మి,సీసీలు జి. శేషగిరిరావు,జి.శేషావతారం, కే.గాంధీ,అకౌంటెంట్ డి.నాగలక్ష్మి, ,పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు వివోఏలు పాల్గొన్నారు.

ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్.విజయ్ బాబు అన్నారు.మండలంలోని పేటేరు 1,పేటేరు 2,గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి విజయ్ బాబు,గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు సుష్మలు పాల్గొన్నారు.

అర్హులకు ఆధార్ ,రేషన్ కార్డులు మంజూరు చేయాలి

- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆధార్, రేషన్ కార్డుల మంజూరుపై మండల తహసీల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ఆధార్ కార్డులు లేక ఎస్టీలు నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని జనన,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ చేరవేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు, డిఎల్‌డిఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోవటం బాధ్యత

- మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఎమ్మెల్సీ ఓటర్ నమోదు,అవగాహన కేంద్రం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు,అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో ప్రారంభించిన రోజు నుండి చివరి రోజు వరకు అత్యధిక సంఖ్యలో పట్టభద్రులు పాల్గొని తమ ఓటును నమోదు చేసుకున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి తన ధన్యవాదాలు తెలిపారు.ఓటు మన హక్కు ఓటు వేయటం మన బాధ్యత అని చెప్పారు.కృష్ణ-గుంటూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సదస్సుని ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పారు.పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం సిబ్బంది నర్రా గోపి,బాలకృష్ణ, ఐటిడిపి సభ్యులు మట్లపూడి శశి కుమార్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

కామ్రేడ్ అమ్మిరినేని లక్ష్మయ్య మృతి

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని నల్లూరిపాలెం గ్రామ సీపీఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ అమ్మిరినేని లక్ష్మయ్య (95) మృతి చెందారని సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ తెలిపారు. నల్లూరిపాలెం గ్రామంలో ఆయన భౌతికకాయానికి సీపీఎం నేతలు సందర్శించి సీపీఎం జెండా కప్పి నివాళులు తెలియజేశారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. నల్లూరిపాలెం,సింగుపాలెం శాఖ సభ్యులు జి. దానియేలు ,కె.రమేష్,డి. బాబురావు,బి.ఆగస్టీన్, కుటుంబ సభ్యులు అమిరినేని బసవపున్నయ్య పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన ఆర్డీవో గ్లోరియా

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాకు నూతనంగా నియమితులైన జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌ని బుధవారం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పరుగుపందెం పోటీల్లో ఇమామ్ ప్రతిభ

విశాలాంధ్ర - బాపట్ల : గుంటూరులో జరిగిన సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ 1500 మీటర్ల పరుగు పోటీలలో బాపట్ల పురపాలక సంఘం రెవెన్యూ ఇనిస్పెక్టర్ ఇమామ్ రాష్ట్రంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. దీంతో ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్‌కు అర్హత సాధించారు. ఇమామ్‌ను కమిషనర్ రఘునాథ్‌రెడ్డి కార్యాలయ సిబ్బంది పలువురు ప్రముఖులు అభినందించారు.